Other terms and conditions : a) The vehicle/machinery can be inspected, with Prior Appointment with Authorized Officer,on 22.09.2026 between 11.00AM and 4.00PM. b) The vehicle/machinery will be sold for the price which is more than the Reserve Price and the participating bidders may improve their offer further during auction process c) EMD amount of 10% of the Reserve Price is to be deposited by way of Demand draft in favor of Authorized Officer, Canara Bank,DILSUKHNAGAR Branch, Hyderabad OR shall be deposited through RTGS/NEFT/Fund Transfer to credit of account of Canara Bank,DILSUKHNAGAR Branch, Hyderabad A/c No 209272434 IFSC Code CNRB001179 on or before 22.09.2026 , 4.00 PM. d) After payment of the EMD amount, the intending bidders should submit a copy of the following documents/details on or before 22.09.2026, 4.00 PM to Canara Bank, DILSUKHNAGAR Branch,Hyderabad by hand or by email (i) Demand Draft/Pay order towards EMD amount. If paid through RTGS/NEFT, acknowledgement receipt thereof with UTR No.(ii) Photocopies of PAN Card, ID Proof and Address proof. However, successful Bidder would have to produce these documents in original to the Bank at the time of making the remaining balance (iii) Bidders Name. Contact No. Address, E Mail Id. Bidder's A/c details for online refund of EMD. (iv) Bidder's A/c details for online refund of EMD a) EMD deposited by the unsuccessful bidder shall be refunded to them. The EMD shall not carry any interest. b) Auction would commence at Reserve Price, as mentioned above. Bidders shall improve their offers in multiples of Rs.1000/-.The bidder who submits the highest bid (above the Reserve price) on closure of "Online" auction shall be declared as successful bidder. Sale shall be confirmed in favor of the successful bidder, subject to confirmation of the same by the secured creditor. c) The successful bidder shall pay the remaining amount immediately on declaring him/her as the successful bidder and the balance within 7 days from the date of confirmation of sale by the secured creditor. If the successful bidder fails to pay the sale price, the deposit made by him shall be forfeited by the Authorized Officer without any notice and property shall forthwith be put up for sale again. d) For sale proceeds of Rs.50 (Rupees Fifty) lac and above, TDS shall be payable at the rate of 1% of the Sale amount, which shall be payable separately by the successful buyer. e) All charges for conveyance, stamp duty/GST, registration charges, etc. as applicable shall be borne by the successful bidder only. f) Authorized Officer reserves the right to postpone/cancel or vary the terms and conditions of the e-auction without assigning any reason thereof. g) In case there are bidders who do not have access to the internet but interested in participating the e- auction, they can approach concerned Circle office or DILSUKHNAGAR —BRANCH, Hyderabad branch who, as a facilitating centre, shall make necessary arrangements. **h) For further details contact Mr. Rajendar Reddy, Branch Manager, Canara Bank, DILSUKHNAGAR Branch Branch, Hyderabad , E-mail Id** cb1179@canarabank.com

Date: 03.09.2026,Place: HYDERABAD **Authorized Officer,Canara Bank**

ASSETS CARE & RECONSTRUCTION ENTERPRISE LTD.

ACRE MAKING ASSETS WORK

Unit no. 502, C Wing, One BkC, radius developers, Plot no. C 66, G Block, Bandra kurla Complex, Mumbai: 400 051

Demand Notice Under Section 13(2) of Securitisation Act of 2002

ACRE – ARC has acquired the entire Financial Assets along with underlying securities of the borrower under the provisions of Section 5 of the SARFAESI Act,2002 from the Assignor. By virtue of the said Acquisition of Debt, ACRE – ARC has acquired all the rights, title and interest in the outstanding debts of the Borrower acting in its capacity as trustee by way of Assignment of Financial Assets as per financial documents and the underlying securities, ACRE – ARC has stepped into the shoes of Assignor being Secured Creditor to the Borrower and is entitled to recover outstanding dues in respect of the Loan facilities and enforce the underlying the security interest

Sr. No.	Loan A/c No.	ACRE TRUST	Portfolio	Date of Assignment	Name of the Borrower	Date & Amount of Demand notice Under Sec. 13(2)
1	PR01278427 & PR01301122	ACRE TRUST 191	SBFC	23rd FEB, 2026	Shaik Fayaz, Shaik Karimunnisa,	9th July, 2026, Rs. 13,27,603/- as on 13th Jan 2026
Description of Mortgaged property: All The Piece And Parcel Of Property Bearing Survey No 1678 Assesment No 530 Situated In Gudur Mandal Divipalem Village Divipalem Grama Panchayathi Tirupati Gudur, Nellore, Andhra Pradesh Admeasuring 120 Sq. Yds, And **Bounded As Follows:** East- Property Of Reddymala Ratnamma, West- Property Of Reddymala Ratnamma, North- Raja Street, South- Current Office.						
2	PR01317331 & PR01279207	ACRE TRUST 191	SBFC	23rd FEB, 2026	Yesoda Surya Bhaskara Rao, Yashoda Alivelu Mangatayaru	9th July, 2026, Rs.13,44,840/- as on 13th Jan 2026
Description of Mortgaged property: All the piece and parcel of the property admeasuring an extent of Sq. Y 145.2 of site and R.C.C.Building therein bearing D.No.1-191 under R.S No 205-2 situated in Losari -gutlapadu Village, Nagidipalem Grama Panchayat Area H/o. Losari –gutlapadu, Bhimavaram S.R.O., Bhimavaram Mandal, West Godavari District and bounded by- EAST- Panchayat Road, WEST- Site of Sandi Kumar Raj, NORTH- Panchayati Road, SOUTH- Site of Barre Yesu and others						
3	PR01430508 & PR01386221	ACRE TRUST 191	SBFC	23rd FEB, 2026	Posamanchi Ramalakshmi, Posamanchi Ramalakshmi, Nagalla Nagarash, Posamanchi Ramalakshmi, Posamanchi Ramalakshmi, Nagalla Nagarash	9th July, 2026, Rs. 9,90,987/- as on 13th Jan 2026
Description of Mortgaged property: All The Peice And Parcel Of Residential Area Rs No 84-2, D No-5-652, Bc Colony, Makavarapalem Villegae & Mandal Kotarutla, Annakapalli, Behind Sc Boys Hostel, Visakhapatanam, Andhra Pradesh- 531113 Measuring 69.5 Sq. Yds. And Bounded By: North- Way To Portico, South: Govt. Boys Hostel, East: House Portion Of K. Raj Kumar, West: House Of L. Bangarayya & All The Peice And Parcel Of A Site Of An Extent Of 69.5 Sq.Yards Or 58.120 Sq.Mtrs Together With House Therein Bearing D.No. 3-230, Assessment No.230, Covered By S.No.84-2 Of Makavarapalem Village And Panchayat, Makavarapalem Mandal, Anakapalli District And Bounded By: East- Joint Wall Of Kandalada Raj Kumar, South- Govt Hostel, West: House Of L. Bangarayya, North- Way To Portico						

The steps are being taken for substituted service of notice. The above borrowers, co-borrowers and/or their guarantors (wherever applicable) are advised to make the payments of outstanding within 60 days from the date of the publication of this notice failing which further steps will be taken after the expiry of 60 days of the date of this notice as per the provision of Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act,2002

Please be informed that the said notice is also under section 13(13) informing the borrowers / guarantors/ mortgagors that the said mortgaged property should not be sold/ leased/ transferred.

Date: 08.09.2026, Place: Andhra Pradesh **Sd/- Authorized officer, Assets Care & Reconstruction Enterprise Ltd**

CHANGE OF NAME

I , TEEGURI VENKAT REDDY S/O KONDA REDDY R/O 6-26,BHAIRAVUNIPADU VILLAGE,THALLAPALLI POST,MACHERLA MANDAL,PALNADU DISTPIN 522426.
MY NAME WAS CHANGED FROM PEDA VENKAT REDDY S/O KONDA REDDY TEGURI TO TEEGURI VENKAT REDDY S/O KONDA REDDY and hence forth **will be called as TEEGURI VENKAT REDDY S/O KONDA REDDY**

NIDO HOME FINANCE LIMITED

(formerly known as Edelweiss Housing Finance Limited)
Registered Office Situated At Tower 3, 5th Floor, Wing 'B', Kohinoor City Mall , Kohinoor City, Kirol Road, Kurla (West), Mumbai – 400 070. Regional Office at: 4th Floor, Janaki Avenue, No1-11-220/15, Brindavan Colony, Plot no 2, Begumpet, Hyderabad-500016

POSSESSION NOTICE UNDER RULE 8(1) OF THE SARFAESI ACT, 2002

Whereas the Undersigned being the Authorized Officer of Nido Home Finance Limited (formerly known as Edelweiss Housing Finance Limited)under the Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest (Second) Ordinance,2002 (order 3 of 2002) and in exercise of powers conferred under Section 13(12) read with Rule 3 of the Security interest (Enforcement) Rules 2002 issued Demand Notices to the Borrower/s as detailed hereunder, calling upon the respective Borrowers to repay the amount mentioned in the said notices with all costs, charges and expenses till actual date of payment within 60 days from the receipt of the same. The said Borrowers/Co borrowers having failed to repay the amount, notice is hereby given to the Borrowers/Co borrowers and the public in general that the **undersigned has taken Constructive possession** of the property described hereunder in exercise of powers conferred on him under Section 13(4) of the said Act r/w Rule 8 of the said Rules in the dates mentioned along-with the Borrowers in particular and public in general are hereby cautioned not to deal with the properties and any dealings with the properties will be subject to the charge of Nido Home Finance Limited (formerly known as Edelweiss Housing Finance Limited. For the amount specified therein with future interest, costs and charges from the respective dates.

Details of the Borrowers, Co-borrowers and Guarantors, Securities, Outstanding Dues, Demand Notice sent under Section 13(2) and Amount claimed thereunder and Date of Possession is given as under:

1. Name And Address Of The Borrower, Co Borrower Guarantor Loan Account No. And Loan Amount:
Panga Lokanadam (Borrower), Panga Shobha Rani (Co-borrower), 6-52/2, Kadipikonda, Kazipet, Beside Flyover Warangal- 506003.
LAN No:LWARSTH0000010674, Loan agreement Date:31-08-2015
Loan Amount:Rs.25,48,222/- (Rupees Twenty Five Lakhs Forty Eight Thousand Two Hundred Twenty Two Only)
Demand Notice Date : 11.05.2026, **NPA Date:** 07/05/2026
Amount Due in Rs.11,40,435.26/- (Rupees Eleven Lakh Forty Thousand Four Hundred Thirty Five and Twenty Six Paise Only) due and payable as on 11/05/2026together with further interest from 12/05/2026.
Symbolic /Constructive Possession Date:- 03-09-2026

SCHEDULE OF THE PROPERTY: All that piece and parcel of a Newly Constructed Residential House bearing H.No: 58-3-66, out of Sy No. 5, to an extent of 235.00 Sq Yards or 196.48 Sq Mts, Situated at Kadipikonda Village and Grampanchayath, Mandal: Hanamkonda, Dist: Warangal and within the Revenue and Registration district: Warangal and it is in the jurisdiction of Joint Sub-Registrar: Warangal and with in the following **boundaries:** EAST : 12 Ft Road. WEST : Plot of B. Rajender. NORTH: Plot of J. Uppalaiah. SOUTH: House of V. Ilamma

2. Name And Address Of The Borrower, Co Borrower Guarantor Loan Account No. And Loan Amount:
Dhumale Ram Chander(Borrower) Dhumale Umadevi (Co-borrower), H. No. 10-3-16, Fathe Nagar, Balanagar, Moosapet, Hyderabad- 500018.
LAN No:LHYDSTL0000060463, Loan agreement Date:25-09-2018
Loan Amount:Rs.18,00,000/- (Rupees Eighteen Lakhs Only) **Demand Notice Date** : 11/05/2026, **NPA Date:** 07/05/2026
Amount Due in Rs.15,17,382.55/- (Rupees Fifteen Lakh Seventeen Thousand Three Hundred Eighty Two and Fifty Five Paise Only) due and payable as on 11/05/2026together with further interest from 12/05/2026. **Symbolic /Constructive Possession Date:- 05-09-2026**

SCHEDULE OF THE PROPERTY: All that piece and parcel of the Lank bearing Plot No. 32, Northern Part admeasuring 107.0 Sq.Yds in Sy. No. 149 Part, Situated at Meerpet Village & Grampanchayat, Saroornagar Revenue Mandal, Ranga Reddy Dist.., and bounded by : **Boundaries of Plot No. 32:** North:- Plot No. 33, South:- Plot No. 32 Southern Part, East:- 40 Wide Road, West:- Plot No. 20.

Place: TELANGANA **Sd/- Authorized Officer**
Date: 08.09.2026 **FOR Nido Home Finance Limited (Formerly known as Edelweiss Housing Finance Limited)**

సంపాదకీయం

జటిలమైన రాజకీయ భవిష్యత్తు!

ఏదీ తెగేదాకా లాగొద్దనేది పెద్దల వాదన. సమస్యను చిన్నదిగా ఉన్నప్పుడే సామరస్యంగా పరిష్కరించుకుంటే అన్ని సర్దుకుంటాయి. కానీ తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం పెద్ద చర్చగా మారింది. మంత్రి పదవిలో ఉన్న సురేఖను సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్ నుంచి తప్పించారు. గవర్నర్ కూడా దీనికి ఆమోదం తెలిపారు. ఆ తర్వాత కొండా సురేఖ శాఖలు సీఎం దగ్గరకు చేరాయి. విమర్శలు, వివరణలు, రిపోర్టుల తర్జనభర్జన తర్వాత.. కొండా సురేఖ ఎపిసోడ్‌కు ఎండ్ కార్డ్ పడింది.. దీంతో ఒక్కసారిగా కొండా కుటుంబం రాజకీయ భవిష్యత్తుపై చర్చ మొదలైంది. ఈ గొడవ ఒక్కరోజులో మొదలైంది కాదు. కొండా సురేఖ కూతురు సుష్మిత పటేల్ సీఎం రేవంత్‌రెడ్డిపై బహిరంగంగా విమర్శలు చేయడంతో అసలు గొడవ మొదలైంది. ముఖ్యంగా పరకాల సీటు విషయంలోనే కొండా కుటుంబానికి, రేవంత్‌రెడ్డి వర్గానికి మధ్య దూరం పెరిగిందనే చర్చ ఉంది. పరకాల సీటు విషయంలో సుష్మితకు ఆసక్తి ఉందనే వార్తలు వచ్చాయి. కానీ అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డినే మళ్లీ ముందుకు తీసుకెళ్తామని రేవంత్‌రెడ్డి చెప్పడంతో సమస్య మరింత పెరిగింది. సురేఖ మాత్రం కూతురు చేసిన మాటలకు తనను బాధ్యురాలిని చేయడం సరికాదని చెబుతున్నారు. కూతురు పెద్దదైందని, ఆమె మాటలకు తాను బాధ్యత వహించాల్సిన అవసరం లేదని ఆమె వాదిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పెద్దలు మాత్రం పార్టీ విషయంలో క్రమశిక్షణ తప్పక పాటించాల్సిందే అన్న చందంగా వ్యవహరించారు. పరకాల పేరు ఈ గొడవలో పదేపదే వినిపించడం వెనుక రాజకీయ లెక్క ఉంది. కొండా కుటుంబానికి వరంగల్ ప్రాంతంలో చాలా ఏళ్లుగా రాజకీయ పరిచయాలు ఉన్నాయి. అదే సమయంలో రేవంత్‌రెడ్డి అక్కడ తనకు నమ్మకమైన నాయకులను ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్నారు. ఇద్దరి దారులు వేర్వేరుగా కనిపించడంతో దూరం పెరిగిందనే మాట వినిపిస్తోంది. సురేఖ కూడా తనను ప్రభుత్వం పక్కన పెడుతోందని గతంలో కొన్ని సందర్భాల్లో అసంతృప్తి వ్యక్తం చేశారనే వార్తలు వచ్చాయి. అందుకే కూతురు చేసిన వ్యాఖ్యలు ఒక్కటే కారణం కాదని, ముందే కొంత దూరం పెరిగి ఉండొచ్చని రాజకీయంగా చర్చ జరుగుతోంది. అయితే ఇది రాజకీయ అంచనా మాత్రమే. కొండా సురేఖ కూడా మౌనంగా ఉండలేదు. తనను కావాలనే పక్కన పెట్టారని, తనపై కుట్ర జరిగిందని ఆమె ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులపై కూడా ఆమె ఆరోపణలు చేశారు. అయితే ఇవన్నీ సురేఖ చేసిన ఆరోపణలే. వాటిని నిజమని నిర్ధారించే ఆధారాలు బయటకు రాలేదు. కాంగ్రెస్ మాత్రం పార్టీ నిర్ణయానికి కట్టుబడి ముందుకు వెళ్లింది. దీంతో మంత్రి పదవి పోయింది. ఇక్కడే అసలు రాజకీయం కనిపిస్తోంది. ఇది కేవలం ఒక మంత్రి పదవి పోయిన వ్యవహారం మాత్రమే కాదు. పార్టీలో ఎవరికి ఎంత బలం ఉంది, ఎవరితో ఎవరు కలిసి నడుస్తున్నారు, వచ్చే ఎన్నికల నాటికి ఎవరి మాట ఎంత వరకు చెల్లుతుంది అన్న లెక్కలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ వ్యవహారంలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన ఆరోపణలు కూడా కలకలం రేపాయి. డబ్బుల పంపకానికి సంబంధించిన గొడవ వల్లే సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించారని ఆయన ఆరోపించారు. అవినీతి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని కూడా ఆయన అన్నారు. అయితే రాజాసింగ్ చెప్పింది ఆరోపణ మాత్రమే. దానికి ఇప్పటివరకు బలమైన ఆధారం బయటకు రాలేదు. సురేఖ కూడా తనపై అలాంటి ఆరోపణలు లేవని చెబుతున్నారు. కాబట్టి ఈ మాటలను రాజకీయ ఆరోపణలుగానే చూడాలి. సురేఖను తప్పించిన తర్వాత ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన పదవుల్లో బీసీ మహిళలకు చోటు కల్పించింది. గద్వాల్ విజయలక్ష్మి, నేరెళ్ల శారద, జీ. సుధారాణిలకు కీలక బాధ్యతలు ఇచ్చారు. ఈ మార్పులను కొందరు రాజకీయంగా చూస్తున్నారు. బీసీ వర్గాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఏర్పడే ప్రభావాన్ని సర్దుబాటు చేసే ప్రయత్నంగా కొందరు భావిస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఇదే కారణంతో ఈ నియామకాలు చేసిందని అధికారికంగా చెప్పలేదు.తెలంగాణలో మంత్రి పదవిలో ఉండగానే బయటకు వెళ్లాల్సి వచ్చిన సందర్భాలు గతంలోను ఉన్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో 2015లో తాటికొండ రాజయ్యను మంత్రి పదవి నుంచి తప్పించారు. ఆ తర్వాత 2021లో ఈటల రాజేందర్‌ను కూడా కేబినెట్ నుంచి తొలగించారు. ఈటలపై భూముల విషయంలో ఆరోపణలు రావడంతో ఆయన శాఖను తీసుకుని, ఆ తర్వాత కేబినెట్ నుంచి బయటకు పంపారు. ఈ ఆరోపణలను ఈటల ఖండించారు. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని కూడా ఆయన అప్పట్లో చెప్పారు. ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం కూడా అదే వరుసలో మరో రాజకీయ ఘటనగా మారింది. అయితే మూడు ఘటనలకు మూడు వేర్వేరు కారణాలు ఉన్నాయి. అందుకే వాటిని ఒకే గాటన కట్టడం సరికాదు.మంత్రి పదవి పోయిందంటే కొండా కుటుంబం రాజకీయంగా అయిపోయిందని చెప్పలేం. వరంగల్ ప్రాంతంలో కొండా కుటుంబానికి ఇంకా పరిచయాలు, అనుచరులు ఉన్నారు. సురేఖకు కూడా తనకంటూ రాజకీయ బలం ఉంది. అందుకే ఇప్పుడు అందరి చూపు కొండా కుటుంబం తర్వాత ఏం చేస్తుందనే దానిపైనే ఉంది. కాంగ్రెస్‌లోనే ఉండి ముందుకు వెళ్తారా, కొంతకాలం మౌనంగా ఉంటారా, లేక మరో దారి చూసుకుంటారారా అన్నది కాలమే చెప్పాలి. మొత్తానికి కూతురు చేసిన వ్యాఖ్యలతో మొదలైన గొడవ, పరకాల సీటు దగ్గర పెరిగిన దూరం, పార్టీలో పెరిగిన గ్యాప్, చివరకు మంత్రి పదవి పోయే వరకు వెళ్లింది. కానీ ఇంతటితో కొండా సురేఖ రాజకీయ కథ ముగియలేదు. కుర్చీ పోయింది. ఇక కొండా కుటుంబం వేసే తర్వాతి అడుగే తెలంగాణ రాజకీయాల్లో అసలు ఆసక్తికరమైన అంశంగా మారనుంది. కానీ రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నరు.

యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం..

మొదటిపేజీ తరువాయి..

అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో 12 మంది అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. రాజస్థాన్ నుంచి 32 మంది ప్రయాణికులతో బదౌన్‌కు బయలుదేరిన పికప్ వాహనం,. సోమవారం అర్ధరాత్రి దాదాపు 12:30 గంటల సమయంలో ఖేక్డా పోలీస్ స్టేషన్ పరిధిలోకి రాగానే ప్రమాదానికి గురైంది. వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను బలంగా ఢీకొట్టడంతో బోల్తా పడింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఖేక్డా, బాఘ్‌పత్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్నారని, ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో మేల్కొనేలోపే వాహనం బోల్తా పడిందని క్షతగాత్రులు తెలిపారు. అయితే, వెనుక నుంచి మరో వాహనం ఢీకొట్టడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని డ్రైవర్ పేర్కొంటున్నాడు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుల వివరాలను సేకరిస్తున్నామని, బాధితుల కుటుంబ సభ్యుల సమాచారం కోసం 9454417383 నంబర్‌లో సంప్రదించాలని బాఘ్‌పత్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

త్రివిధ దళాల సామర్థ్యం మరింత బలోపేతం

మొదటిపేజీ తరువాయి..

రూపాయల వ్యయంతో ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోళ్లకు పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ పలు కీలక ప్రతిపాదనలకు ప్రాథమిక ఆమోదం తెలిపింది. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా ఆమోదం పొందిన ప్రతిపాదనల్లో 98 శాతం దేశీయ రక్షణ రంగ సంస్థల నుంచే కొనుగోళ్లు చేయనున్నట్లు స్పష్టం చేసింది.సాయుధ దళాల ఆధునీకరణే లక్ష్యంగా ఈ ఏడాదిని 'సంస్కరణల సంవత్సరం'గా ప్రకటించిన రక్షణశాఖ త్రివిధ దళాల బలోపేతానికి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎలాంటి పరిస్థితులనైనా దీటుగా ఎదుర్కొనేందుకు వీలుగా సైన్యానికి అవసరమైన ఆయుధ పరికరాల సేకరణకు పచ్చజెండా ఊపింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ఏకంగా రూ. 1.10 లక్షల కోట్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోళ్ల ప్రతిపాదనలకు ప్రాథమిక ఆమోదముద్ర వేసింది. డీఏసీ ఆమోదించిన ప్రతిపాదనల్లో భారత సైన్యానికి అవసరమైన కెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్ రెక్కీ వాహనాలు ఉన్నాయి. ఈ వాహనాలు కలుషితమైన ప్రాంతాలను గుర్తించి, పర్యవేక్షించడంతో పాటు మార్కింగ్ చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. అత్యంత క్లిష్టమైన సరిహద్దు భూభాగాల్లో దళాల వేగవంతమైన కదలికలు, లాజిస్టిక్స్, ఆపరేషనల్ సపోర్ట్ కోసం హై మొబిలిటీ వెహికల్స్ కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. శత్రువులకు ముకుతాడు వేసేలా సవాలుతో కూడిన ప్రాంతాల్లో అత్యంత వేగంగా, సమర్థవంతంగా మందుపాతరలను అమర్చేందుకు సెల్ఫ్-ప్రొపెల్డ్ మెకానికల్ మైన్ లేయర్స్ కొనుగోలుకు సైతం ఆమోదముద్ర వేసింది. యుద్ధ సమయాల్లో క్లిష్టమైన భౌగోళిక ప్రాంతాల్లో అత్యంత సంక్లిష్టమైన మిషన్లలో కీలకంగా వ్యవహరించే అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్లు, ట్రాల్ ట్యాంకులు, సర్వత్ర బ్రిడ్జ్ సిస్టమ్, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ల కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది.

భారత నావికాదళం కోసం 'అరుద్ర' రాడార్లతో పాటు మెరైన్ గ్యాస్ టర్బైన్ల రూపకల్పన, అభివృద్ధి, కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. వివిధ నావల్ ఎయిర్ స్టేషన్లలో ప్రస్తుతం ఉన్న ఎయిర్ రూట్ సర్వైలెన్స్ రాడార్ల స్థానంలో ఈ అత్యాధునిక అరుద్ర రాడార్లను ప్రవేశపెట్టనున్నారు. యుద్ధనౌకలకు ఇంధన సిస్టమ్‌గా పనిచేసే మెరైన్ గ్యాస్ టర్బైన్ల కొనుగోలుతో ఇంజిన్ల విషయంలో విదేశీ సంస్థలపైన ఆధారపడటం తగ్గుతుందని రక్షణ శాఖ స్పష్టం చేసింది.భారత వాయుసేనకు చెందిన ఫైటర్ జెట్లు, రవాణా విమానాలు, హెలికాప్టర్ల యుద్ధ సామర్థ్యాన్ని పెంచే పలు ప్రతిపాదనలకు సైతం డీఏసీ ఆమోదం తెలిపింది. శత్రుదేశాల నిఘా రాడార్లను సమర్థంగా అడ్డుకునే గ్రౌండ్-బేస్డ్ మల్టీ-పర్పస్ జామర్ల కొనుగోలుకు పచ్చజెండా ఊపింది. రక్షణ వ్యవస్థల భద్రతను డిజిటలైజ్ చేస్తూ 'డిఫెన్స్ ఫోర్సెస్ సెక్యూర్ యాక్సెస్ కార్డ్' వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు డీఏసీ అంగీకారం తెలిపింది. దీని ద్వారా దళాల్లో ఇప్పటివరకు ఉన్న పాత పేపర్ గుర్తింపు కార్డులు, పాస్‌లు, పర్మిట్ల స్థానంలో పరస్పరం పనిచేసే అత్యాధునిక స్మార్ట్ కార్డులను అమలు చేయనున్నారు. ఈ కొనుగోలులో 98 శాతం దేశీయ పరిశ్రమల నుంచే సేకరించనున్నట్లు రక్షణ శాఖ స్పష్టం చేసింది. తద్వారా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి మరింత ఊతమిస్తుందని వెల్లడించింది.

ముగిసిన బీఏసీ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

నిరసిస్తూ బీఆర్ఎస్ ఈ సమావేశాన్ని బహిష్కరించింది. అసెంబ్లీ బీఏసీ సమావేశంలో 22ఏ, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌పై స్వల్పకాలిక చర్చలు జరిపేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇవాళ ఉదయం 22ఏ నిషేధిత భూముల జాబితాపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. దీంతో పాటు మరో 22 కీలకమైన అంశాలపై చర్చ జరిపేందుకు కనీసం 15 రోజుల పాటు అసెంబ్లీలో సమావేశాలు నిర్వహించాలని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్‌తో పాటు మైనారిటీ అంశాలపైనా అసెంబ్లీలో చర్చలు జరపాలని ఎంఐఎం నేత బలాలా సైతం కోరారు. ఈ నేపథ్యంలో సభలో ఎన్నిరోజులైనా సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కాగా బీఏసీ సమావేశాన్ని బహిష్కరించిన బీఆర్ఎస్.. రాష్ట్రంలో ప్రజా సమస్యలు చాలా ఉన్నాయని, అసెంబ్లీని కనీసం 20 నుంచి 30 రోజుల పాటు నడపాలని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. మరోవైపు శాసనమండలి సమావేశాలను వారం రోజులపాటు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించినట్లు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. సభ్యుల కోరిక మేరకు అవసరమైతే మరిన్ని రోజులు పొడగిస్తామని ఆయన పేర్కొన్నారు. సుఖేందర్‌రెడ్డి అధ్యక్షతన తన ఛాంబర్‌లో మండలి బీఏసీ సమావేశం జరిగింది. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, ఎఫ్ఎండీ, శ్రీపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగదారులకు కేంద్రం తీపికబురు

మొదటిపేజీ తరువాయి..

సిలిండర్ రీఫిల్ బుక్ చేసుకోవచ్చు. ఇప్పటివరకు అక్కడ 45 రోజుల వ్యవధి ఉండేది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలన్నింటికీ ఇక 25 రోజుల నిబంధనే అమల్లో ఉంటుంది. ఈ మార్పును వెంటనే అమలు చేయాలని ప్రభుత్వ రంగ చమురు సంస్థలను కేంద్రం ఆదేశించింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్), భారత్ పెట్రోలియం (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్) ఈ నిబంధనను అమలు చేయనున్నాయి. రీఫిల్ బుకింగ్‌లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న తేడా ఇక ఉండదు. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. ఎల్పీజీ సరఫరా పరిస్థితి మెరుగుపడిందని తెలిపారు. రీఫిల్ బకాయిలు కూడా గణనీయంగా తగ్గాయని చెప్పారు. దీంతో 45 రోజుల నిబంధనను సడలించినట్లు పేర్కొన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎల్పీజీ సరఫరాపై ఒత్తిడి పెరిగింది. దీంతో డిమాండ్‌ను నియంత్రించేందుకు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల వ్యవధిని కేంద్రం తీసుకొచ్చింది. ఇప్పుడు పరిస్థితి మెరుగుపడటంతో ఆ పరిమితిని తొలగించింది.

తెలంగాణలో 'సర్' గడువు మరోసారి పొడిగింపు

మొదటిపేజీ తరువాయి..

, క్లెయిమ్‌లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 7వ తేదీ వరకు అవకాశం కల్పించింది. ఈ మేరకు సవరించిన షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసింది. గతంలో పొడిగించిన షెడ్యూల్ ప్రకారం ఈ గడువు సెప్టెంబర్ 16తో ముగియాల్సి ఉంది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు మరింత సమయం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి వేర్వేరుగా లేఖలు రాశారు. వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం, గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కొత్త షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 7 వరకు అభ్యంతరాలను స్వీకరించి, వాటిని పరిష్కరించిన అనంతరం నవంబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈసీ నిర్ణయంతో కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే వారికి, అలాగే జాబితాలో తప్పులను సరిదిద్దుకోవాలనుకునే వారికి అదనపు సమయం లభించినట్లయింది.

22ఏ పేరుతో సాగుతున్న భూదందా

మొదటిపేజీ తరువాయి..

అసలు రూల్ ఆఫ్ లా అనేది అమలు కావడం లేదని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. 22ఏ నిషిద్ధ భూముల జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల న్యాయమైన భూములను నిలిపివేసి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ఆ భూములకు రక్షణ కల్పించి రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలని కోరారు. 22ఏ భూకుంభకోణంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయడంతో పాటు ఆయన రాజీనామాను ఆమోదించాలని పట్టుబట్టారు. రాబోయే శాసనసభ సమావేశాలను కనీసం 15 రోజుల పాటు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు, పోలీస్ నోటిఫికేషన్లు, ధరణి, భూభారతి అక్రమాలపై అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.

అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

మొదటిపేజీ తరువాయి..

తీసుకున్న ఉన్నత న్యాయస్థానం, ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉదంతంపై రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణలో భాగంగా, మహిళా ఎమ్మెల్యేలపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను గుర్తించాలని ఆదేశించింది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను సమర్పించాలని డీజీపీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఉదయం అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ఉత్తర కొరియా అమ్ములపొదిలో 'కాంగ్ కోన్'

మొదటిపేజీ తరువాయి..

బరువున్న ఈ కొత్త డిస్ట్రాయర్ కేవలం రక్షణ కోసమే కాదని, ఇది శత్రువులపై దాడి చేయగల సామర్థ్యం ఉన్న నౌక అని స్పష్టం చేశారు. "ఈ నౌక దేశ అణు ప్రతిచర్య వ్యవస్థలో ఒక భాగం. శత్రువుల నుంచి ముప్పు ఎదురైతే వారికి చావుదెబ్బ రుచిచూపించేలా ఇది ప్రతిదాడి చేస్తుంది" అని కిమ్ హెచ్చరించారు. దేశ నావికాదళాన్ని పూర్తిగా "అణు సాయుధ శక్తి"గా మార్చడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. నావికాదళాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఒక ముఖ్యమైన ప్రణాళికను అమలు చేస్తున్నామని, దాని ఫలితాన్ని ఎనిమిది నెలల్లో ప్రపంచానికి చూపిస్తానని కిమ్ ప్రకటించారు. ఇది 2021లో ఉత్తర కొరియా ప్రకటించిన అణు జలాంతర్గాముల నిర్మాణానికి సంబంధించినది కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నూతన 'కాంగ్ కోన్' నౌకను ఉత్తర కొరియా నావికాదళంలోని ఈస్ట్ సీ ఫ్లీట్‌లో మోహరించనున్నట్లు అధికారిక మీడియా కేసీఎన్ఏ తెలిపింది. మూడు నెలల క్రితమే 'చోయ్ హ్యోన్' అనే ఇదే తరహా డిస్ట్రాయర్‌ను పశ్చిమ సముద్రంలో మోహరించిన ఉత్తర కొరియా, ఇప్పుడు 'కాంగ్ కోన్'ను తూర్పు సముద్రంలోకి దించడం ద్వారా తన రెండు తీరాల్లో అణు సామర్థ్యాన్ని పెంచుకుంటోంది. ఈ కార్యక్రమానికి కిమ్ తన భార్య రి సోల్ జు, కుమార్తె జు ఏతో కలిసి హాజరయ్యారు. అమెరికా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలు 'ఫ్రీడమ్ ఎడ్జ్' పేరుతో సైనిక విన్యాసాలు ప్రారంభించిన రోజే ఉత్తర కొరియా ఈ నౌకను ప్రారంభించడం గమనార్హం. ఈ విన్యాసాలు యుద్ధ సన్నాహక చర్యలేనని ఉత్తర కొరియా ఆరోపిస్తోంది. సెప్టెంబర్ 9న ఉత్తర కొరియా 78వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకోనున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

భగ్గుమన్న చమురు ధరలు!!

మొదటిపేజీ తరువాయి..

గార్డ్ కార్ప్స్ నేవీ కూడా అమెరికా నౌకలతో పాటు, అనధికారిక మార్గాల్లో ప్రయాణిస్తున్న ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. ఈ పరిణామాలను విశ్లేషకులు 'ప్రధాన ఘర్షణ'గా అభివర్ణిస్తున్నారు. ఈ ఘర్షణల ప్రభావం హర్మూజ్ జలసంధిపై తీవ్రంగా పడింది. సాధారణంగా ప్రపంచ చమురు సరఫరాలో 20 శాతం ఈ మార్గం గుండానే జరుగుతుంది. ప్రస్తుతం ఇక్కడ నౌకల రాకపోకలు భారీగా పడిపోయాయి. గతంలో రోజుకు 100కు పైగా నౌకలు ప్రయాణించగా, ఇప్పుడు ఆ సంఖ్య కేవలం 10కి పరిమితమైంది. త్వరలో ఈ ప్రాంతంలో కొత్తగా 'రిస్ట్రిక్టెడ్ జోన్' ప్రకటించేందుకు ఇరాన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం.

తాతా మధును బర్తరఫ్ చేయాలి

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్ తక్షణమే దీనిపై సభకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తాతా మధు కావాలని మాట్లాడారా లేక ఎవరైనా మాట్లాడించారా అని ప్రశ్నించిన ఏలేటి... ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించిన సదరు ఎమ్మెల్సీని పదవి నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలని పట్టుబట్టారు. ఇదే క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సభలో తీవ్రస్థాయిలో మండిపడుతూ, కేసీఆర్ క్షమాపణలు చెప్పాల్సిందేనని, మధుపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌కు జరిగిన తీవ్ర పరాభవంపై మంత్రి సీతక్క అసెంబ్లీలోనే భావోద్వేగానికి గురై కంటతడి పెట్టగా... స్పీకర్ గడ్డం ప్రసాద్ కూడా తీవ్ర మనస్తాపంతో భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకోవడం సభను కుదిపివేసింది. మరోవైపు 22-ఏ నిషిద్ధ భూముల వివాదంపై ప్రభుత్వాన్ని మహేశ్వర్ రెడ్డి నిలదీశారు. 22-ఏ భూముల్లో జరిగిన అక్రమాలపై స్వయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డే క్షమాపణలు చెప్పాలని, అధికారుల మీద నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ భూకుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని మంత్రి శ్రీధర్ బాబు సభలోనే స్పష్టమైన హామీ ఇస్తే తమ నిరసనను విరమిస్తామని స్పష్టం చేశారు. దీనిపై ప్రభుత్వం నేరుగా సమాధానం చెప్పకుండా ఇతర అంశాలతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు.

CHANGE OF NAME

I, QURESHI MOHAMMED HAFIZ ALI (Old Name) H.No. 24-5-74/1, Fathima Nagar, Kazipet, Hanumakonda Dist - 506 004, T.G, have changed my name from QURESHI MOHAMMED HAFIZ ALI to MOHAMMED HAFEEZ ALI (New Name), S/o. MOHAMMED ALI for all future purposes.

CHANGE OF NAME

I, SAMRANA SIDDIQUI, W/o. MOHAMMED BIN YAHIA, M/o Fathma Bint Muhammad Al Moosty, R/o. Baig Heaven, Flat No. 401, H.No. 16-7-377, Saifa Masjid Road, Azampura, Chaderghat, Hyderabad-500024, TG, do hereby declare that in my daughter's ICSE certificate the name of her father is spelled as MUHAMMAD BIN YAHIA, but correct spelling of her father's name is MOHAMMED BIN YAHIA, the same may be recorded for all purposes.

డెక్కన్ హెల్త్ కేర్ లిమిటెడ్
Deccan Healthcare Limited
CIN L72200TG1996PLC024351
రిజిస్టర్డ్ కార్యాలయం: 6-3-347/17/5/A/బ్యాంక్ పొజిషన్, ద్వారకపురి కాలనీ, హైదరాబాద్-500082 TG
Tel: 040-47096427 ఇమెయిల్: cs@deccanhealthcare.co.in • వెబ్‌సైట్: ww.deccanhealthcare.co.in
30వ వార్షిక సాధారణ సమావేశం మరియు ఈ-ఓటింగ్ సమాచారం గురించిన నోటీసు

ప్రియమైన సభ్యులకు,
1. కంపెనీ యొక్క 30వ వార్షిక సాధారణ సమావేశం (AGM) బుధవారం, 30 సెప్టెంబర్ 2026న మధ్యాహ్నం 12:00 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ (VC) లేదా ఇతర ఆడియో-విజువల్ మాధ్యమాల (OAVM) ద్వారా నిర్వహించబడుతుందని దీని ద్వారా తెలియజేయడమైనది. ఈ సమావేశంలో AGM నోటీసులో పేర్కొన్న సాధారణ కార్యకలాపాలు నిర్వహించబడతాయి.
2. AGM నోటీసు మరియు వివరణాత్మక ప్రకటన, సోమవారం, 07 సెప్టెంబర్ 2026న కేవలం ఆ సభ్యులకు మాత్రమే ఇమెయిల్ ద్వారా పంపబడ్డాయి; వీరి ఇమెయిల్ చిరునామాలు 28 ఆగస్టు 2026 (శుక్రవారం) నాటికి కంపెనీ వద్ద లేదా వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్ల (డిపాజిటరీ) వద్ద నమోదై ఉన్నాయి.
3. రిమోట్ ఈ-ఓటింగ్ ద్వారా లేదా AGMలో ఓటు వేయడానికి వాటాదారుల అర్హతను నిర్ణయించడానికి 'కట్-ఆఫ్ తేదీ'25 సెప్టెంబర్ 2026 (శుక్రవారం)గా నిర్ణయించబడింది.
4. ఈ-వోటింగ్ సదుపాయం 27 సెప్టెంబర్ 2026 (ఆదివారం) ఉదయం 09:00 గంటలకు (IST) ప్రారంభమై, 29 సెప్టెంబర్ 2026 (మంగళవారం) సాయంత్రం 05:00 గంటలకు (IST) ముగుస్తుంది. ఆ తర్వాత ఓటింగ్ కోసం రిమోట్ ఈ-వోటింగ్ మాడ్యూల్ ఈ-ఓటింగ్ ఏజెన్సీ (NSDL) ద్వారా నిలిపివేయబడుతుంది.
5. కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు షేర్ బదిలీ పుస్తకాలు 24 సెప్టెంబర్ 2026 నుండి 30 సెప్టెంబర్ 2026 వరకు (ఈ రెండు రోజులతో సహా) మూసివేయబడతాయి.
6. అదనంగా, AGM సమయంలో కూడా ఈ-ఓటింగ్ సదుపాయం అందుబాటులో ఉంటుంది. రిమోట్ ఈ-ఓటింగ్ ద్వారా తమ ఓట్లను వేయని సభ్యులు, AGMకి హాజరైనట్లయితే, అక్కడ ఓటు వేయడానికి అర్హులు.
7. AGMలో మొత్తం ఈ-ఓటింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా మరియు పారదర్శకంగా పరిశీలించడానికి, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీల సంస్థ అయిన M/s M. R. భాటియా & కో., 'స్క్రూటినైజర్'గా నియమించబడింది.
8. ఈ-ఓటింగ్ మరియు AGMలో పాల్గొనడానికి సంబంధించిన సూచనలు AGM నోటీసులో అందించబడ్డాయి. AGM నోటీసు కంపెనీ వెబ్‌సైట్ www.deccanhealthcare.co.in మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ BSE Limited: www.bseindia.comలో కూడా అందుబాటులో ఉంటుంది.
9. ఏవైనా సందేహాలు ఉంటే, మీరు www.evoting.nsdl.com లోని 'డౌన్‌లోడ్' విభాగంలో అందుబాటులో ఉన్న వాటాదారుల కోసం తరచుగా అడిగే ప్రశ్నలు (FAQs) మరియు ఈ-ఓటింగ్ వినియోగదారుల మాన్యువల్‌ను చూడవచ్చు; లేదా 022 - 4886 7000 నంబర్‌కు కాల్ చేయవచ్చు; లేదా evoting@nsdl.co.in లేదా కంపెనీ ఈ-మెయిల్ ఐడి cs@deccanhealthcare.co.in కు అభ్యర్థనను పంపవచ్చు.

AGM నోటీసును, ముఖ్యంగా AGMలో పాల్గొనడానికి సంబంధించిన సూచనలు మరియు రిమోట్ ఈ-ఓటింగ్ ద్వారా ఓటు వేసే విధానాన్ని జాగ్రత్తగా చదవవలసిందిగా సభ్యులను కోరుతున్నాము.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఆర్డర్ ద్వారా
డెక్కన్ హెల్త్ కేర్ లిమిటెడ్, కొరకు
స్థలం: హైదరాబాద్
తేదీ : 08 సెప్టెంబర్, 2026
సం/- శిఖా దాస్, కంపెనీ సెక్రటరీ & కంప్లయన్స్ ఆఫీసర్

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)
బ్రాంచ్ ఆఫీస్: 12-13-416/1, మూడవ అంతస్తు, మణి మాన్షన్, వీధి నెం. 1, తార్నాక, హైదరాబాద్ - ఫోన్ నెం. 27005553, వెబ్: www.canfinhomes.com, ఇ-మెయిల్: taranaka@canfinhomes.com, CIN No. L85110KA1987PLC008699

స్వాధీనత ప్రకటన
(రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 మరియు సదరు చట్టము క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింద సంతకముదారు తేది: 04-09-2025తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము ఋణగ్రహీతలు అయిన శ్రీమతి కాటివరపు నాగ లక్ష్మి, తండ్రి కాటివరపు కాళిదాస్ మరియు శ్రీ కాటివరపు కాళిదాస్, తండ్రి రాఘవయ్య లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తం రూ. 29,57,848/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది మాత్రమే) మరియు వసూలయ్యే తేదీ వరకు ఒప్పంద రేటు వంతున తదుపరి వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించమని కోరడమైనది.
సదరు ఋణగ్రహీత ఋణ బకాయి చెల్లించుటలో విఫలమైనందున (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని) రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు తేది: 02 సెప్టెంబర్, 2026న స్వాధీనము చేసుకోవడమైనదని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది.
కావున ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి చార్జీకి లోబడి రావలసిన బకాయి మొత్తం రూ. 29,57,848/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది మాత్రమే) మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

స్థిరాస్తి వివరణ
తనఖాపెట్టిన ఆస్తి యొక్క షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, పూర్వపు రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మం॥, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ క్రింద, మల్లాపూర్ వద్ద సర్వే నెం. 159/1లో 4000 చ॥గ॥లలో (మొత్తం విస్తీర్ణము 4961 చ॥గ॥లు దానికి సమానమైన 4147.4 చ॥మీ॥లలోనిది) 53 చ॥గ॥లు దానికి సమానమైన 44.30 చ॥మీ॥ల భూమి అవిభాజ్యావాటాతో పాటు కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియా కలుపుకొని 1107 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో "శ్రీ తిరుమల మిలీనియం"లోని రెండవ అంతస్తులో గల నివాస ఫ్లాట్ నెం. 203 యావదాస్తి. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. భూమి సరిహద్దులు: ఉత్తరం: సర్వే నెం. 160 లోని భూమి, దక్షిణం: 100'-00" వెడల్పు రోడ్డు (ఇన్నర్ రోడ్డు), తూర్పు: సర్వే నెం. 159/2లోని భూమి, పడమర: సర్వే నెం. 159/1 భాగములోని భూమి.

తేది: 02-09-2026
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్
CIN: L15432TG1990PLC032731
నమోదిత కార్యాలయం చిరునామా: "ఆకాష్ గంగ", ఫ్లాట్ నెం.#144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా

35వ వార్షిక సాధారణ సమావేశం నోటీసు, ఇ-ఓటింగ్ సమాచారం మరియు బుక్ క్లోజర్

కంపెనీ 35వ వార్షిక సర్వసభ్య సమావేశం (AGM) సెప్టెంబర్ 30, 2026 బుధవారం మధ్యాహ్నం 02:30 గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ (VC)/ఇతర ఆడియో విజువల్ మీన్స్ (OAVM) ద్వారా జరగనుందని దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. కంపెనీల చట్టం, 2013 (చట్టం) మరియు దాని కింద రూపొందించిన నియమాలు మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్మెంట్స్) నిబంధనలు, 2015 ('లిస్టింగ్ రెగ్యులేషన్స్') ప్రకారం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MCA)తో చదవబడిన సెప్టెంబర్ 19, 2024 నాటి జనరల్ సర్క్యులర్ నం. 09/2024 మరియు ఆ అంశంపై MCA ద్వారా గతంలో జారీ చేయబడిన సర్క్యులర్లు ("MCA సర్క్యులర్లు") మరియు SEBI సర్క్యులర్ నం. SEBI/HO/CFD/CFD-PoD/2/P/CIR /2024/133 తేదీ అక్టోబర్ 3, 2024 నాటి మరియు కంపెనీలు తమ AGMలను VC/OAVM ద్వారా నిర్వహించడానికి అనుమతించాయి, తద్వారా వారి AGMలో సభ్యుల భౌతిక హాజరు యొక్క అవసరాలను మరియు తదనుగుణంగా పంపిణీ చేయబడతాయి.
మే 12, 2020 నాటి MCA సర్క్యులర్లకు మరియు SEBI సర్క్యులర్లకు అనుగుణంగా, మార్చి 31, 2026తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కంపెనీ వార్షిక నివేదిక సాఫ్ట్‌కాపీతో పాటు 35 AGM ("నోటీస్")ని సమావేశపరిచే నోటీసు మరియు కంపెనీ/డిపాజిటరీ పార్టిసిపెంట్స్/రిజిస్ట్రార్ మరియు షేర్ బదిలీ ఏజెంట్ (RTA) అంటే, M/s. R & D ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్టర్ చేయబడిన ఇ-మెయిల్ చిరునామా ఉన్న సభ్యులకు మాత్రమే ఇ-మెయిల్ ద్వారా పంపబడుతుంది VC లేదా OAVM ద్వారా AGMలో చేరడానికి సూచనలు మరియు ఇ-ఓటింగ్ ప్రక్రియలో భాగంగా మాట్లాడే విధానం నోటీసు మరియు కంపెనీ వార్షిక నివేదికతో పాటు అందించబడతాయి.
ఫిజికల్ మోడ్‌లో షేర్లను కలిగి ఉన్న సభ్యులు లేదా వారి ఇ-మెయిల్ చిరునామాలను నమోదు చేయబడని వారు, pscl.secretarial@gmail.com వద్ద లేదా RTA వద్ద info@rdinfotech.net కంపెనీకి ఈ క్రింది పత్రాలను పంపడం ద్వారా వారి ఇమెయిల్ చిరునామాను నమోదు చేసుకున్న తర్వాత ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా తమ ఓటును వేయవచ్చు
1. సంతకం చేసిన అభ్యర్థన లేఖ యొక్క స్కాన్ చేసిన కాపీ, పేరు, ఫోలియో నంబర్/DP ID మరియు క్లయింట్ ID మరియు కలిగి ఉన్న షేర్ల సంఖ్య మరియు పూర్తి పోస్టల్ చిరునామా
2. పాన్ కార్డ్ యొక్క స్వీయ-ధృవీకరించబడిన స్కాన్ చేసిన కాపీ; మరియు
3. నమోదైన సభ్యుని పోస్టల్ చిరునామాకు మద్దతుగా ఏదైనా పత్రాల స్వీయ-ధృవీకరించబడిన స్కాన్ కాపీ (ఆధార్ కార్డ్/తాజా విద్యుత్ బిల్లు/తాజా టెలిఫోన్ బిల్లు/డ్రైవింగ్ లైసెన్స్/చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్/ఓటర్ ID కార్డ్/బ్యాంక్ పాస్‌బుక్ వివరాలు వంటివి) వారి వాటా.

ఫిజికల్ మోడ్‌లో షేర్లను కలిగి ఉన్న సభ్యులు మరియు కంపెనీ/RTAలో ఇప్పటికే చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను నమోదు చేసుకున్న వారు ఈ విషయంలో తదుపరి చర్య తీసుకోవలసిన అవసరం లేదు.
డీమ్యాట్ మోడ్‌లో షేర్లను కలిగి ఉన్న సభ్యులు వారి ఇ-మెయిల్ చిరునామా మరియు బ్యాంక్ ఆదేశాలను నేరుగా వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో అప్‌డేట్ చేయాలి.
చట్టంలోని సెక్షన్ 91 ప్రకారం కూడా నోటీసు ఇవ్వబడింది, కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) రూల్స్ 2014లోని రూల్ 10 మరియు సెబీ (LODR) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 42, రిజిస్టర్ ఆఫ్ మెంబర్స్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ బుక్‌లు AGM ప్రయోజనం కోసం కంపెనీ బుధవారం, సెప్టెంబర్ 23, 2026 నుండి బుధవారం, సెప్టెంబర్ 30, 2026 వరకు (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడుతుంది.
వార్షిక సాధారణ సమావేశం నోటీసు, ఇ-ఓటింగ్ సూచనలు మరియు 2023-24 వార్షిక నివేదిక కంపెనీ వెబ్‌సైట్: www.prudentialsugar.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉన్నాయి, ఇక్కడ కంపెనీ ఈక్విటీ షేర్లు జాబితా చేయబడ్డాయి, అనగా., www.bseindia.com మరియు www.nseindia.com
ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఇ-ఓటింగ్ ప్రక్రియ మరియు విధానానికి సంబంధించి ఇ-ఓటింగ్ సూచనలను పరిశీలించవలసిందిగా సభ్యులు అభ్యర్థించబడ్డారు. ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏదైనా ప్రశ్న లేదా సమస్య ఉన్నట్లయితే, సభ్యులు https://www.evoting.nsdl.com వద్ద సహాయ విభాగంలో "తరచుగా అడిగే ప్రశ్నలు" (FAQ) మరియు "వాటాదారులు ఓటు వేయడానికి వినియోగదారు మాన్యువల్"ని కూడా సూచించవచ్చు. ఏదైనా సందేహం లేదా ఫిర్యాదు కోసం, సభ్యులు NSDL నెం. 022-4886 70000 సంప్రదించవచ్చు లేదా evoting@nsdl.co.inకి ఇ-మెయిల్ వ్రాయవచ్చు లేదా pscl.secretarial@gmail.comకి ఇ-మెయిల్ వ్రాయవచ్చు.

ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్ కోసం
సం/- వినోద్ బైద్
ఛైర్మన్
స్థలం: హైదరాబాద్
తేదీ: 08/09/2026
DIN No. 00010142